www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం | 21 | నవంబర్ | 2026 | పేజీలు: 08



పేదింటికి ఆర్థిక భరోసా

ముప్కాల్‌లో ఘనంగా చేయూత పెన్షన్ల పంపిణీ...!

కొత్త లబ్ధిదారులకు పెన్షన్

మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి సీతక్క...!

బాల్కొండ నియోజకవర్గ మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.21.91 కోట్ల రుణాల పంపిణీ...!

జిల్లాలో 20,555 మందికి కొత్తగా చేయూత పెన్షన్లు...

బాల్కొండలో 3,092 మందికి మంజూరు

మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి

మంత్రి సీతక్క




నిజామాబాద్, అక్షిత బ్యూరో: అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ముప్కాల్ మండల కేంద్రంలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగా మంజూరైన పెన్షన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఇదే కార్యక్రమంలో బాల్కొండ నియోజక వర్గంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.21.91 కోట్ల విలువైన రుణాలను చెక్కుల రూపంలో పంపిణీ చేశారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రత్యేక ప్రాధాన్యం

మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి ..మిగతా 2లో



చదువుతోనే ఉజ్వల భవిత



పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటాలి

పదో తరగతి ఫలితాలే లక్ష్యంగా కలెక్టర్ ప్రత్యేక దృష్టి!

ఇప్పటి నుంచే బోర్డు పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలిలి

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో గణిత లెక్కలు చేయించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా

2

ఇందిరమ్మ కుటుంబ బీమాతో ఆర్థిక భరోసా

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్, అక్షిత బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దేశంలోనే ఒక వినూత్న కార్యక్రమమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం, మెదక్ జిల్లాలో చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో ..మిగతా 2లో

చదువుతోనే ఉజ్వల భవిత

పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటాలి

పదో తరగతి ఫలితాలే లక్ష్యంగా కలెక్టర్ ప్రత్యేక దృష్టి!

ఇప్పటి నుంచే బోర్డు పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో గణిత లెక్కలు చేయించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, అక్షిత ప్రతినిధి: పదో తరగతి బోర్డు పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఇప్పటి నుంచే ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షల కోసం చివరి నిమిషంలో హడావుడి పడకుండా, ప్రతి పాఠ్యాంశంపై పూర్తి అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ముందుగానే సన్నద్ధం చేయాలని సూచించారు.శుక్రవారం నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన పాఠ్యాంశాలను ప్రతిరోజూ పునశ్చరణ చేసుకోవాలని, ఏ సబ్జెక్టులోనైనా సందేహాలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

విద్యార్థుల ప్రతిభను పరీక్షించిన కలెక్టర్

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు కలెక్టర్ స్వయంగా గణితంలో పలు లెక్కలను బోర్డుపై చేయించారు. లెక్కలను సరిగ్గా చేసిన విద్యార్థులను అభినందించి, ప్రోత్సాహకంగా పెన్నులను బహూకరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఎంఈవో పద్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమాతో ఆర్థిక భరోసా

మొదటి పేజీ తరువాయి...

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమానికికలెక్టర్ హాజరై, లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఈ పథకం వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఈ పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ముఖ్య ఉద్దేశం..

సాధారణంగా ఎల్ఐసీ వంటి జీవిత బీమా పథకాల కోసం ప్రజలు ప్రతి ఏటా సొంతంగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద రాష్ట్రంలోని కోటి పైచిలుకు కుటుంబాలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని తెలిపారు. తద్వారా ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వర్తింపజేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించుకోవాలని సూచించారు.

అర్హత వయసు 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు వయసు ఉన్న కుటుంబ సభ్యుల పేరు మీద బీమా తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. పుట్టిన తేదీ నిర్ధారణకు ఆధార్ కార్డులో ఉన్న తేదీనే ప్రామాణికంగా తీసుకుంటారని, క్యాంపులకు వచ్చే ముందు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఈ పథకంలో పేద, ధనిక, ఏపీఎల్, బీపీఎల్ అనే తేడాలు లేవని, గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రైతు బీమా ఉన్న వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని, రైతు బీమాతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నామినీ ఎంపిక లబ్ధిదారుడిదే,బీమా ద్వారా వచ్చే మొత్తాన్ని రూ.5 లక్షలు ఎవరికి ఎంత వాటా ఇవ్వాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చని తెలిపారు. పిల్లల పేరు మీద గానీ, భార్యాభర్తల పేరు మీద గానీ, ఇద్దరు పిల్లలు ఉంటే 50-50 శాతం లేదా ఇతర విధంగా తమ ఇష్టానుసారం వాటాలను కుటుంబ సభ్యులు నిర్ణయించుకోవచ్చని వివరించారు.ఈ గ్రామంలో సుమారు 700 కుటుంబాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు ఉంటే దానిని సమర్పించాలని, లేని పక్షంలో అందుబాటులో ఉన్న ఫారాన్ని పూర్తి చేసి ఇవ్వాలని సూచించారు.

రూ.100 కోట్ల "మారీచి"...


పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి: అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం నోటీసులకే పరిమితమైందా? ఉల్లంఘనలను గుర్తించి హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, నిర్మాణాలు చివరి దశకు చేరుకునే వరకు క్షేత్రస్థాయిలో చర్యలు ఎందుకు కనిపించలేదు? గతంలో మున్సిపాలిటీ జారీ చేసిన నోటీసులకు విలువ లేదా? లేక వాటి అమలుపై పర్యవేక్షణ కొరవడిందా? ప్రస్తుతం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ పరిధిలోకి వచ్చిన ఈ వ్యవహారంలో ఇప్పుడు బాధ్యత ఎవరు తీసుకుంటారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాటి పరిధిలోని చేపట్టిన మారీచి డెవలపర్స్‌కు సంబంధించిన 'జి ప్లస్ టు' గ్రూప్ హౌసింగ్ నిర్మాణం ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. ఈ నిర్మాణానికి సంబంధించి గతంలోనే తెల్లాపూర్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారికంగా నోటీసులు జారీ చేయడం గమనార్హం.

నోటీసులిచ్చింది మున్సిపాలిటీయే.. మరి చర్యలెక్కడ?

2025 జూలై 1న జారీ చేసిన అధికారిక నోటీసులో సంబంధిత అధికారుల నుంచి భవన నిర్మాణ అనుమతులు పొందకుండా నిర్మాణం చేపడుతున్నట్లు మున్సిపాలిటీ పేర్కొంది. నిర్మాణ పనులు నిలిపివేయాలని, ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా, ఇదే భూమికి సంబంధించి సంగారెడ్డి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు 09 ఏప్రిల్ 2025న జారీ చేసిన స్టేటస్‌కో ఉత్తర్వులను కూడా నోటీసులో ప్రస్తావించింది. ఇంతటితో ఆగకుండా జూలై 9న మరోసారి తుది నోటీసు జారీ చేసింది. గత నోటీసుకు సమాధానం అందలేదని పేర్కొంటూ, నోటీసు అందిన తేదీ నుంచి 15 రోజుల్లోగా అనధికార నిర్మాణాన్ని తొలగించాలని స్పష్టం చేసింది. లేనిపక్షంలో చట్టప్రకారం తొలగింపు లేదా కూల్చివేత చర్యలు చేపట్టి ఖర్చులను సంబంధిత వ్యక్తుల నుంచి వసూలు చేస్తామని హెచ్చరించింది.

హెచ్చరికలు కాగితాలపై.. నిర్మాణాలు



OFFICE OF THE TELLAPUR MUNICIPALITY
SANGAREDDY DISTRICT

Lr.No: ﾄﾍ/RTI/TPS/TEL/2025 Dated: 07.07.2025

Sub: - Tellapur Municipality Town Planning Section- Information under Right to Information Act 2005 furnished regarding.

Ref: - You are Application under RTI Act Dated: 10-06-2025

***** ***** *****

With reference with subject cited you are seeking the following information under Right Information act 2005, and same is furnished below.

Sl.No	Information asked	Information furnished
1	Requesting to provide a copy of show-cause notice which was given to Mamidi Hanumanth Reddy, K Suresh Against the illegal construction on the land of survey no: - 207/AA/3, Pati village, Patancheru(M), Sangareddy(D).	Copy Enclosed

This is for your kind information.

Public Information Officer
Tellapur Municipality

To,
Sri P Siva Narayana Murthy, Mobile: 9848413388,
H. No HIG-74, Barath Nagar colony, Sanath Nagar (P),
Hyderabad- 500018.

క్షేత్రస్థాయిలో తుది నోటీసులో విధించిన గడువు ముగిసిన తర్వాత మున్సిపల్ యంత్రాంగం ఏం చేసింది? నిర్మాణ పనులను నిలిపివేసిందా? క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించిందా? అనధికార నిర్మాణాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టిందా? లేక తదుపరి చర్యలు లేకుండానే వ్యవహారం ముందుకు సాగిందా? ఈ ప్రశ్నలకు సమాధానాలు అధికారిక రికార్డులతో వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే గతంలో నోటీసులు జారీ చేసిన సమయంలోనే స్పందించి ఉంటే నిర్మాణం ఈ స్థాయికి చేరుకునేదా? అన్న ప్రశ్న స్థానికంగా చర్చనీయాంశమవుతోంది.

తెల్లాపూర్ నుంచి సైబరాబాద్‌కు మారిన పరిధి.. బాధ్యత ఎవరిది?

గతంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుతం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ పరిధిలోకి రావడంతో ఈ వ్యవహారంపై మరింత స్పష్టత అవసరమైంది. పాత మున్సిపల్ యంత్రాంగం జారీ చేసిన నోటీసులపై తదుపరి చర్యలు ఏమయ్యాయి? సంబంధిత రికార్డులు ప్రస్తుత యంత్రాంగానికి బదిలీ అయ్యాయా? నిర్మాణం చివరి దశకు చేరుకునే వరకు పర్యవేక్షణ ఎవరు నిర్వహించారు? పరిపాలనా పరిధి మారినంత మాత్రాన గతంలో జారీ చేసిన అధికారిక నోటీసులు, వాటికి సంబంధించిన రికార్డులు, తదుపరి చర్యలపై సమీక్ష అవసరం లేదని భావించలేం. ప్రస్తుత సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి వాస్తవ పరిస్థితిని పరిశీలించాల్సిన అవసరం ఉంది.

కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వుల సంగతేంటి?

ఇదే వ్యవహారానికి సంబంధించి కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులను మున్సిపాలిటీ తన నోటీసుల్లో ప్రస్తావించింది. ఆ ఉత్తర్వుల ఖచ్చితమైన పరిధి, అమలులో ఉన్న కాలం, నిర్మాణంపై వాటి ప్రభావం వంటి అంశాలను సంబంధిత కోర్టు రికార్డుల ఆధారంగా పరిశీలించాలి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించే పరిస్థితి ఏదైనా ఉందా? ఉంటే బాధ్యత ఎవరిది? అనే అంశాలపై కూడా స్పష్టత అవసరం.

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ స్పందించాలి

2025 జూలై 1, జూలై 9 తేదీల్లో జారీ చేసిన నోటీసులపై తదుపరి చర్యలేమిటి? 15 రోజుల గడువు ముగిసిన తర్వాత క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారా?నిర్మాణ పనుల నిలిపివేతకు లేదా తొలగింపునకు ఏమైనా ఉత్తర్వులు జారీ చేశారా?గత తెల్లాపూర్ మున్సిపాలిటీ నుంచి ఈ వ్యవహారానికి సంబంధించిన రికార్డులు ప్రస్తుత యంత్రాంగానికి అందాయా? నిర్మాణాలు చివరి దశకు చేరుకునే వరకు అధికారుల పర్యవేక్షణ ఎక్కడ ఉంది?కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వుల నేపథ్యంలో అధికారులు తీసుకున్న చర్యలేమిటి? ఇవన్నీటికి సమాధానం చెప్పాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

నోటీసుల జారీతో బాధ్యత ముగిసినట్లేనా?

అక్రమ నిర్మాణాలను గుర్తించడం ఒక బాధ్యత అయితే, వాటిపై చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం అంతకంటే కీలకమైన బాధ్యత. ఒకవైపు అనధికార నిర్మాణమని అధికారిక నోటీసులు జారీ చేయడం, మరోవైపు అదే నిర్మాణాలు చివరి దశకు చేరుకోవడం అనేక సందేహాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమగ్ర విచారణ జరిపి, గతంలో జారీ చేసిన నోటీసుల అమలు స్థితి, అనుమతుల వివరాలు, తనిఖీ నివేదికలు, బాధ్యుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

పేదింటికి ఆర్థిక భరోసా

మొదటి పేజీ తరువాయి...

సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.63 లక్షల మందికి చేయూత పెన్షన్లు అందుతుండగా, 3.50 లక్షల మంది మహిళలే ఉన్నారని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ, వ్యాపార కార్యకలాపాలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోందన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టింపు వంటి బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా సంఘాలు కమీషన్ రూపంలో రూ.167 కోట్ల ఆదాయం పొందాయని వివరించారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ కేంద్రాల నిర్వహణలోనూ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు, మహిళా సంఘాల ఆదాయం పెంచేందుకు అద్దె బస్సులను సమకూరుస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేయడంతో పాటు, ఇంటి నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు మహిళా సంఘాలకు రూ.76 వేల కోట్ల బ్యాంకు అనుసంధాన రుణాలు అందించామని, 300కు పైగా మహిళా సంఘ భవనాలను నిర్మించామని తెలిపారు.

స్వయం సహాయక సంఘాల సభ్యురాలు రుణం తీసుకున్న అనంతరం మరణిస్తే రుణాన్ని మాఫీ చేయడంతో పాటు రూ.10 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నామని వివరించారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతోందన్నారు.

ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా

తెలంగాణలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి 5,500 ఇళ్లను కేటాయించామని తెలిపారు. రైతులకు రూ.23 వేల కోట్ల మేర పంట రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా పేదల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రానున్న రెండేళ్లలో నిజామాబాద్ జిల్లాను విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

బీమా శిబిరాల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు!

నమోదు ప్రక్రియలో తప్పులకు తావివ్వొద్దు

చిట్యాల గ్రామంలో శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ భవేశ్ మిశ్రా...



నిర్మల్,నవంబర్ 20, అక్షిత ప్రతినిధి : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు శిబిరాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.



శుక్రవారం నిర్మల్ జిల్లా చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిబిరంలో జరుగుతున్న నమోదు ప్రక్రియను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బీమా పొందే వ్యక్తి పేరు, నామినీ వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో చిన్నపాటి పొరపాట్లకు కూడా అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. నమోదు ప్రక్రియ పూర్తయిన వారి వివరాలను రిజిస్టర్‌లో స్పష్టంగా పొందుపరచాలని తెలిపారు. బీమా నమోదు సమయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు.

అర్హులందరికీ పథకంపై అవగాహన కల్పించాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రాధాన్యతను గ్రామీణ ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. శిబిరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఈ తనిఖీలో తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో సుధాకర్, సర్పంచ్ సుప్రియ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

నిరుపేదలకు 'ఇందిరమ్మ' ధీమా

రూ.5 లక్షల జీవిత బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా...

లోకేశ్వరంలో లబ్ధిదారులకు చేయూత పత్రాల పంపిణీ...



లోకేశ్వరం,నవంబర్ 20 అక్షిత న్యూస్ : నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం పేదలకు కొండంత అండగా నిలుస్తుందని ఎంపీడీవో సాల్మన్ రాజ్, గ్రామ సర్పంచి దర్వాడి కపిల్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు వారు చేయూత పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుకోని ప్రమాదం సంభవించి కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకుండా రూ.5 లక్షల బీమా పరిహారం ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల అర్హులందరూ ఈ పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.

నమోదుకు కావాల్సిన పత్రాలివే..

బీమా పథకంలో పేరు నమోదు చేసుకునేందుకు లబ్ధిదారులు తమ కుటుంబ రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో పాటు పనిచేస్తున్న మొబైల్ నంబరును తీసుకురావాలని అధికారులు స్పష్టం చేశారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, జీపీవో భీమ్ రెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

అర్హులైన కుటుంబాలకు..ఇందిరమ్మ జీవిత బీమా

ఇచ్చోడ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్





ఇచ్చోడ అక్షిత న్యూస్: అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని ఇచ్చోడ తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంను శుక్రవారం మండలంలోని అదేగామ (బీ), లో తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, దుబార్ పేట గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. 18 నుంచి 59 ఏళ్ల లోపు వయస్సు కలిగి, కుటుంబానికి ఆదా యాన్ని సమకూర్చే సభ్యుడి పేరుతో ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. నమోదు చేసుకున్న వ్యక్తి వివిధ కారణాలతో మరణిస్తే వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల బీమా పరిహారం అందిస్తుందని వివరించారు. ఈ పథకం నమోదు ఒక నెల రోజుగా పాటు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వారి వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నా రు. ఈ పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కదం విశాల్, కాత్లే ప్రవీణ, మండల్ స్పెషల్ ఆఫీసర్ రామారావు, ఎంపీ వో సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పాలక వర్గం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత

రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరేష్ గౌడ్



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: చౌటుప్పల మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామం రెండో వార్డులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను మారుపాక వాణి, తూర్పు నూరి జంగమ్మ, గోపగోని విజయలకు రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరేష్ గౌడ్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వార్డు అధ్యక్షులు సుర్వి నరేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కె మాసార్, ప్రధాన కార్యదర్శి మారుపాక ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు తూర్పునూరి కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండాపురం గణేష్, చెరుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : హనుమకొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో ఆత్మకూరు మండలం అగ్రహంపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మన పైడి కుమార్తె వివాహ వేడుకకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు చందన, సాయి తేజలకు పుష్పగుచ్ఛం అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అగ్రహంపాడు సర్పంచ్ మహేందర్, ఉపసర్పంచ్ సుహాసిని-ఏలియా, హనుమకొండ డీసీసీ వైస్ ప్రెసిడెంట్ స్వామి, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిముచ్చాల గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభించిన సర్పంచ్

సర్పంచ్ జంగని రవి



కొమురవెల్లిఅక్షిత న్యూస్: మర్రిముచ్చాల గ్రామ పంచాయతీకార్యాలయంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ జంగని రవి మాట్లాడుతూ అర్హులైన గ్రామ ప్రజలు బీమా పథకంలో నమోదు చేసుకోవాలనిసూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రమ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుపేదల కుటుంబాలకు భీమా... ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

14వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం

14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్



చౌటుప్పల్/అక్షిత న్యూస్: నిరుపేదల కుటుంబాలకు ప్రభుత్వం భీమా కల్పించేందుకే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రవేశపెట్టిందని 14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డులో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కో-ఆప్షన్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జ్యోతి రమేష్ గౌడ్ మాట్లాడుతూ పేదల పక్షాన ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. నిరుపేదల కుటుంబాలలో యజమాని మృతిచెందితే, కుటుంబ సభ్యులకు భీమా వర్తించేలా ప్రభుత్వం ఈ బీమాను తీసుకువచ్చిందన్నారు. రూ.5లక్షల బీమా ప్రయోజనం అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్ వర్కాల రవి, వార్డు ఇంచార్జ్ బొంగు వెంకటేష్, ఊదరి స్వామినాధం, వార్డు ప్రజలు కామిశెట్టి చంద్రశేఖర్, వరగంటి శ్రీను, వరగంటి భాను, ఎస్ కే మున్నా, చెరుకు రాజు, జిట్టగోని శ్రీను, తడకమళ్ళ శ్రీనివాస్ గుప్త, చెన్నగోని శివ గౌడ్, అప్పిడి శేఖర్ రెడ్డి, ఊడుగు నవీన్ కుమార్, జోర్రీగల ఆంజనేయులు, కొయ్యల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో వైభవంగా శ్రీశ్రీ భీమన్న ఉత్సవ దర్బార్....!

ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్....!

చిన్నారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క.. జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలు ప్రారంభం....!



ఆర్మూర్, అక్షిత బ్యూరో: ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్‌లో ఆదివాసీ నాయకపోడు వర్గీయుల ఆధ్వర్యంలో శ్రీశ్రీ భీమన్న ఉత్సవ దర్బార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ పోడు భీమన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అససూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డితో కలిసి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా మంత్రి సీతక్క చిన్నారులతో కలిసి నృత్యం చేయడంతో అక్కడి వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆదివాసీ నాయకపోడు వర్గీయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఆదివాసీల అభ్యున్నతికి అవసరమైన చర్యలు చేపడుతూ వారిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని సభాముఖంగా ప్రకటించారు.

సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన శ్రీశ్రీ భీమన్న ఉత్సవ దర్బార్‌లో ఆదివాసీ నాయకపోడు వర్గీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోన్ లహరి, మండల, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ నాయకపోడు వర్గీయులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి

పథకాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్/ అక్షిత న్యూస్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒకరు సద్వినియోగం చేసుకోవాలని చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు శివాజీ నగర్‌లో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, మున్సిపల్ అధికారుల సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి కౌన్సిలర్ తమ వార్డులోని అర్హత కలిగిన ప్రతి కుటుంబాలకు బీమా నమోదు చేయించే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం గర్వకారణమని, ఆత్మ సంతృప్తినిచ్చే విషయమని పేర్కొన్నారు.

అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ...ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నమోదు కోసం రేషన్ కార్డు, అందులోని కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో సంబంధిత వార్డు ఇన్‌చార్జిని సంప్రదించాలని, దరఖాస్తు నమోదు అనంతరం ఇచ్చే ఐడీ నంబర్‌ను భద్రపరచుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, హన్ను మహమ్మద్, కో-ఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్, షేక్ నవీబీ, జానీ బాబా, నాయకులు దేప రమ్య రాజు, సురుకంటి బాలకృష్ణారెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు అధికారి రామ్ నారాయణమూర్తి,జవాన్ అంజయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన

చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గౌస్ పాషా



చౌటుప్పల్/అక్షిత న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గౌస్ పాషా అన్నారు.శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. వంటశాల గదిని పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మాదకద్రవ్యాల వినియోగం,వాటి దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి గౌస్ పాషా మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, మద్యపానం, ధూమపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాలను నిర్దేశించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారాన్ని రుచి చూశారు. విద్యార్థులకు నాణ్యత గలపోషక ఆహార పదార్థాలు అందించి, మెనూ పాటించాలని సూచించారు. విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు,పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్, చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ భార్గవ్, జాయింట్ సెక్రటరీ మక్తాల నరసింహ, సభ్యుడు ఖయ్యూం పాషా, సీనియర్ న్యాయవాదులు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏల మోని శ్రీనివాస్, తడక మోహన్, జెల్లా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, డీఎల్ఎస్ఏ సభ్యుడు మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ , అక్షిత ప్రతినిధి: జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావడం, ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం సంపాదించడం వంటి అంశాల్లో విజయం సాధించాలంటే కనీసం ఏడాది పాటు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. నగరంలోని మెట్టుగడ్డ జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, చెస్, డ్రాయింగ్ తదితర పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకుని, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా నిరంతరం శ్రమించాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే వివిధ పోటీల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఇతరులతో పోటీపడే నైపుణ్యం అలవడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు సాధించి, ఇంటర్మీడియట్‌లో మంచి కళాశాలల్లో చేరడంతోపాటు, భవిష్యత్తులో ఆసక్తి ఉన్న ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేలా ఇప్పటి నుంచే కృషి చేయాలని సూచించారు.

ప్రతిరోజూ కొంత సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించాలని, పాఠ్యపుస్తకాలతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించే ఇతర పుస్తకాలను కూడా చదవాలని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా పరిధి విస్తరిస్తాయని, గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందిస్తూ, వారి ప్రతిభను వెలికితీసేందుకు గ్రంథాలయ వారోత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు, వివిధ పోటీల ద్వారా వారి నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ, గ్రంథాలయ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు గోవింద్ యాదవ్, కార్పొరేటర్లు తిరుమల వెంకటేష్, మేఘ్యానాయక్, రమేష్ రెడ్డి గ్రంథాలయ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆదరణ లేని బాలలకు అండగా నిలుద్దాం

వలస కార్మికుల పిల్లలకు బరోసా కల్పిద్దాం

సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత



వరంగల్, అక్షిత బ్యూరో: శుక్రవారం ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ డాన్ బాస్కో నవజీవన్ బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సుబేదారిలోని ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ లో 150 మంది వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కుటుంబాలలోని బాలబాలికలకు (విద్యా సామాగ్రిని) పంపిణీ ముఖ్య అతిథుల చేతుల మీదుగ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెంట్రల్ జోన్ డీసీపీ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆదరణ కరువైన పిల్లలు అనేకమంది ఉన్నారని వీరిని గుర్తించడం ప్రభుత్వము ఎన్జీవోల పాత్ర ఎంతగానో ఉందని తెలిపారు ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వలస వచ్చి పని నిమిత్తము ఉన్న పెద్దలు పిల్లలకు సరైన విద్యా అందించలేని పరిస్థితిలో ఉన్నారని కాబట్టి అటువంటి పిల్లల్ని చేరదీసి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడమే కాకుండా వారికి నాణ్యమైన విద్యను అందించడం పాటు వారికి విద్యా అవకాశాలు కల్పించడం అనేది చాలా ముఖ్యమని తెలిపారు పిల్లల హక్కులు మరియు సంరక్షణతో పాటు ప్రభుత్వ అధికారులు పిల్లల కోసం పనిచేస్తున్నాయని భరోసాను పిల్లలకు కల్పించాలని అప్పుడు మాత్రమే పిల్లలు తమ సమస్యలను నేరుగా వారి దృష్టికి తీసుకొస్తారని తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన పిల్లలను ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చదువు అనేది ముఖ్యమని కావున ఉన్నతమైన చదువులు చదివి మంచి స్థాయికి రావాలని ప్రోత్సహించారు.

హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి బాలబాలికల సంరక్షణ కొరకు కలెక్టర్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ విభాగం పనిచేస్తుందని కాబట్టి పిల్లల సమస్యలను గుర్తించి నేరుగా అటువంటి విభాగానికి అందించినట్లయితే సత్వర చర్యలు తీసుకుంటామని కోరారు .



కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్మెన్ అన్న పనేని అనిల్ చందర్రావు, ఏహెచ్.టి.యూ ఇన్స్పెక్టర్ ఓ.రమేష్, కాజీపేట పోలీస్ ఇన్స్పెక్టర్, శ్యాంసుందర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్ ,బత్తుల కరుణ, డాన్ బాస్కో నవజీవన్ డైరెక్టర్ ఫాదర్ కోసి, కోఆర్డినేటర్ కరుణాకర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు డా, పాలడుగుల సురేందర్, కొండ మంజుల ,ఐత ఉషా భాస్కర్ ,కేయా పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనిత రెడ్డి ,సిస్టర్ అల్బట్ట, ఏం అజయ్ కుమార్ ,ఇక్బాల్ పాషా తదితరులతోపాటు బాల బాలికలు పాల్గొన్నారు.

కల్లేడిలో మేకలు, గొర్రెలకు అమ్మతల్లి వ్యాధి నివారణ టీకాలు....!

పశుసంపద పరిరక్షణకు ప్రత్యేక చర్యలు..

పెంపకందారులకు అధికారుల సూచనలు..!



ఆర్మూర్, అక్షిత బ్యూరో: ఆలూర్ మండలం కల్లేడి గ్రామంలో పశువులకు సోకే అమ్మతల్లి (పిఓఎక్స్) వ్యాధి నివారణకు ప్రత్యేక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పురం గంగాధర్, పురం సాగర్, పురం చిన్నయ్యలకు చెందిన మేకలు, గొర్రెలకు పశువైద్య సిబ్బంది టీకాలు వేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగోల్ల సుస్మిత ప్రళయ్ తేజ్ పాల్గొన్నారు. అలాగే పశువైద్య విభాగానికి చెందిన వీఎల్ఓ సరస్వతి, ఎల్ఎస్ఏ రోజశ్రీ, వీఏ ఖాజా పాల్గొన్నారు.


ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారులు నిర్లక్ష్యం చేయకుండా తమ పశువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. టీకాలు వేయించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టి పశు సంపదను కాపాడుకోవచ్చని తెలిపారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా.. పశుసంపద పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఖమ్మం 37వ డివిజన్ పెంటగడ్డ బజార్ రోడ్డు విస్తరణ ప్రతిపాదనను పునఃపరిశీలించాలి

ఇళ్లకు నష్టం కలగకుండా రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టాలి

వీరవెల్లి రాజేష్ గుప్తా



ఖమ్మం/అక్షిత బ్యూరో : ఖమ్మం నగరంలోని 37వ డివిజన్ పరిధిలో పాత మున్సిపల్ కార్యాలయం నుంచి ఖిల్లా ఎంట్రన్స్ వరకు ఉన్న పెంటగడ్డ బజార్ రోడ్డును 40 అడుగుల మేర విస్తరించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని కోరుతూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కి 37వ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ వీరవెల్లి మిత్రవింద రాజేష్ గుప్తా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఇళ్లకు నష్టం కలగకుండా ఇప్పటికే చేపట్టిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి రెండు వైపులా డ్రైనేజీలు నిర్మించి రోడ్డు అభివృద్ధి చేయాలని కోరారు. స్థానిక నివాసితులు వ్యాపారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ప్రజలకు నష్టం కలగకుండా న్యాయం చేయాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ జిల్లా నాయకులు పొట్టి మూతి జనార్ధన్ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మేడ సంపత్ కుమార్ ఒకటో పట్టణ ప్రధాన కార్యదర్శులు పాలెపు రాము పొట్టి మూతి వాణి పాల్గొనడం జరిగింది.

కార్తీక ఏకాదశి వేడుకలు.. లక్ష్మీనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు!

భక్తులతో కిటకిటలాడిన ఆలయం.. దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు



లోకేశ్వరం, నవంబర్ 20, అక్షిత న్యూస్: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం భాగాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు నరసింహస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

కార్తీక ఏకాదశి సందర్భంగా వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు తమ మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు నరసింహస్వామి మాట్లాడుతూ.. తొలి ఏకాదశి రోజున యోగనిద్రలోకి వెళ్లిన శ్రీమహావిష్ణువు నాలుగు నెలల అనంతరం కార్తీక ఏకాదశి రోజున యోగనిద్ర నుంచి మేల్కొంటారని తెలిపారు. ఈ పవిత్రమైన రోజున స్వామివారిని దర్శించుకోవడం ఎంతో శుభప్రదమని పేర్కొన్నారు. కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు భక్తిపారవశ్యంతో పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.

రిటైర్డ్ కార్మికులకూ లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లించాలి

సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి



మందమర్రి, అక్షిత ప్రతినిధి: గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన లాభాల నుంచి పనిచేస్తున్న కార్మికులకు వాటా చెల్లించిన యాజమాన్యం, సంస్థ అభివృద్ధిలో జీవితకాలం శ్రమించిన రిటైర్డ్ కార్మికులను విస్మరించడం సరికాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి అన్నారు. రిటైర్డ్ కార్మికులకు సైతం వెంటనే లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రిటైర్డ్ కార్మికులకు చెల్లింపుల విషయంలో క్వార్టర్ ఖాళీ చేస్తేనే చెల్లిస్తామంటూ నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టకుండా, వారి సేవలను గుర్తించి లాభాల్లో తగిన వాటా అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రిటైర్డ్ కార్మికుల వైద్య సేవల కోసం అమలవుతున్న సీపీఆర్ఎంఎస్ పథకం పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.రిటైర్డ్ కార్మికుల సొంతింటి కలను సాకారం చేస్తామని గత దసరా లాభాల వాటా సందర్భంగా ఇచ్చిన హామీకి ఇప్పటివరకు విధివిధానాలు ప్రకటించకపోవడం విచారకరమన్నారు. ఈ కారణంగా రిటైర్ అవుతున్న కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయలేక, గ్రాట్యుటీ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి రిటైర్డ్ కార్మికులకు సైతం సొంతింటి పథకాన్ని అమలు చేయడంతో పాటు లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లించాలని వెంకటస్వామి డిమాండ్ చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి పట్టణ కేంద్రంలో 'ప్రజా పాలన కుటుంబ బీమా' ప్రారంభం



తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి: పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పేర్కొన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం, తిరుమలగిరి మండల పట్టణ కేంద్రంలో 'ప్రజా పాలన కుటుంబ బీమా' పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రీమియం భారమంతా ప్రభుత్వమే భరిస్తూ ఈ బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు:

మనిషికి సొంత ఇల్లు అనేది ఆత్మగౌరవానికి ప్రతీక అని, గత ప్రభుత్వం కేవలం శ్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణానికే పరిమితమైతే, ప్రస్తుత ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేరుస్తోందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని వివరించారు.

రైతులకు సూచనలు ఉ విద్యార్థులకు ప్రోత్సాహం:

ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, ఎండల తీవ్రత దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తక్కువ నీటితో, స్వల్ప కాలంలోనే దిగుబడినిచ్చే కూరగాయలు, ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలను పెంచడంతో పాటు, ఆడపిల్లలకు కాస్మెటిక్ ఛార్జీలను కూడా ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు.

తాను ఎమ్మెల్యేగా ఎన్నికై త్వరలోనే మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, నియోజకవర్గ ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని



ఆకాంక్షిస్తూ కార్యక్రమంలో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఎంపీడీవో లాజర్, ఎమ్మార్వో వినోద్ కుమార్, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ పనుగంటి నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్, వెంకట బిక్షం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు కేసిడి వెంకట లక్ష్మారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లోజు నరేష్, కౌన్సిలర్లు తిరుమణి యాదగిరి, కిసిడి కవిత వెంకట లక్ష్మారెడ్డి, బత్తుల శ్రీనివాస్, అంజయ్య, మల్లయ్య, వార్డు ఇన్చార్జులు పేరాల వీరేష్, పత్తేపురం సుధాకర్, ఉప్పలయ్య, జంపాల బిక్షం, వంగాల దానయ్య, చింతకాయల సుధాకర్, కిస్టు నాయక్, వీరు నాయక్, గ్రామ సర్పంచులు ధరావతు రామోజీ, బానోతు లక్ష్మణ్ నాయక్, బెట్టాం రాజు, బిచ్చు నాయక్, ధరావతు చిరంజీవి, కుమ్మం సతీష్ గౌడ్, కొమ్ము సోమన్న, మాజీ ఎంపీపీ శోభారాణి,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుప్పల్లి అబ్బాస్, చింతకాయల సుధాకర్, భాస్కర్, శ్రీను, సోమని , దాచేపల్లి వెంకన్న, కార్యకర్తలు, అధికారులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా యెర్నేని వెంకట్ రత్నం బాబు జన్మదిన వేడుకలు

ఐదు దశాబ్దాలుగా కోదాడ ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు యెర్నేని బాబు





కోదాడ, అక్షిత ప్రతినిధి: కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యెర్నేని వెంకట్ రత్నం బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యెర్నేని యువసేన సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శకుంతల థియేటర్ వద్ద పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను ఏర్పాటు చేసి సంబరాల మధ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ యెర్నేని వెంకట్ రత్నం బాబు గత ఐదు దశాబ్దాలుగా కోదాడ ప్రాంతంలో విశేష ప్రజాదరణ కలిగిన నాయకుడిగా కొనసాగుతున్నారని కొనియాడారు. సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, ఇతర ప్రజాప్రతినిధి హోదాల్లో పనిచేస్తూ కోదాడ పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. పేదల పక్షపాతిగా, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, జనాకర్షణ కలిగిన వ్యక్తిగా నియోజకవర్గవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ముఖ్యంగా సినిమా హాల్ బాబుగా ప్రజల మన్ననలు పొందిన ఆయన, పట్టిన పట్టు విడవకుండా ఎంతటి క్లిష్టమైన పనినైనా ధైర్యంగా పూర్తి చేయగల సమర్థత కలిగిన నాయకుడని ప్రశంసించారు. ప్రజల ఆదరాభిమానాలతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

అనంతరం యెర్నేని వెంకట్ రత్నం బాబు మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి ఆదరాభిమానాలు పొందడం తన అదృష్టమని పేర్కొన్నారు అనంతరం తన సతీమణి, కోదాడ మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబుతో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యెర్నేని యువసేన రావెళ్ల కృష్ణారావు లైటింగ్ ప్రసాదు, మైలారీ శెట్టి భాస్కర్, కొండలు వంటి పులి శ్రీను ,సభ్యులు, నెమ్మది దేవమని రేవూరి సత్యం కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత వాటిని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆలోచనా విధానం, సామాజిక అవగాహన పెంపొందుతాయని పేర్కొన్నారు..

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజాబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

గ్రంథాలయానికి కొత్త రూపు

జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంపై అదనపు అంతస్తు నిర్మాణానికి సుమారు రూ.కోటి నుంచి రూ.1.20 కోట్ల వరకు నిధులు సమకూర్చి డిజిటల్ లైబ్రరీ, ఆధునిక రీడింగ్ హాల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎస్ఆర్ నిధులతో పాటు ఇతర మార్గాల్లో నిధులు సమీకరించి గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్రంథాలయ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ విజ్ఞాన అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదవాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ప్రతిరోజూ 20 నుంచి 30 నిమిషాలు పఠనానికి కేటాయించి నెలకు కనీసం ఒక పుస్తకమైనా చదవాలన్నారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, రీల్స్‌తో సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాల జాబితా ఇస్తే గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

26 గ్రామాల్లో రీడింగ్ రూమ్‌లు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు మాట్లాడుతూ నవంబర్ 14 నుంచి వారం రోజులపాటు నిర్వహించిన వారోత్సవాల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, రంగోలి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయానికి 10 కంప్యూటర్‌లు అందించిన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే, కలెక్టర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని 12 గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అనుమతులు లభించిన 26 గ్రామీణ రీడింగ్ రూమ్‌ల ఏర్పాటుకు నిధులు, పుస్తకాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్‌లను కోరారు. వీటి ద్వారా గ్రామీణ యువత సొంత గ్రామాల్లోనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం ఉంటుందన్నారు.

అనంతరం వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. మంత్రి శ్రీధర్‌బాబు అందించిన పోటీ పరీక్షల పుస్తకాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కమిషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అధికారులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకున్న డాక్టర్ సంపత్ కుమార్

ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సంపత్..



తాండూరు అక్షిత ప్రతినిధి: మంత్రాలయం ప్రముఖ పుణ్య క్షేత్రమైన మంత్రాలయంలో కొలువుదీరిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారిని డాక్టర్ సంపత్ కుమార్ ఇటీవల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తుంగభద్రా నదిలో పవిత్ర స్నానమాచరించి, శ్రీ రాఘవేంద్ర స్వామి వారి బృందావనాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆలయంలో భక్తి శ్రద్ధలతో స్వామివారికి పూజలు సమర్పించి, గురువుల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. మంత్రాలయం వంటి పవిత్ర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, గురువుల ఆశీస్సులు మనిషికి ఆత్మవిశ్వాసాన్ని, మానసిక ప్రశాంతతను అందిస్తాయని, పేర్కొన్నారు. స్వామివారి సన్నిధికి వచ్చినప్పుడు మనసుకు ఎంతో ప్రశాంతత కలుగుతుందని, తెలిపారు.

అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. భక్తులతో మమేకమై వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. డాక్టర్ సంపత్ కుమార్ మంత్రాలయానికి రావడంతో స్థానిక భక్తులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీ గురు రాఘవేంద్ర స్వామివారి ఆశీస్సులతో డాక్టర్ సంపత్ కుమార్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు ప్రజాసేవలో నిరంతరం ముందుండాలని భక్తులు, అభిమానులు ఆకాంక్షించారు.

తాండూర్‌లో పలు శుభకార్యాలకు హాజరైన పంజుగుల విఠల్ రెడ్డి

నూతన వధూవరులకు ఆశీర్వాదాలు.. నూతన గృహ యజమానులకు శుభా కాంక్షలు..



తాండూరు అక్షిత ప్రతినిధి: పట్టణంలో నిర్వహించిన పలు వివాహ వేడుకలు, గృహప్రవేశ కార్యక్రమాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి పంజుగుల విఠల్ రెడ్డి హాజరయ్యారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన శుభ కార్యాల్లో పాల్గొని ఆయా కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు.

ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని, ఆకాంక్షించారు. నూతన గృహ ప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించి వారి ఆనందంలో భాగస్వాము లయ్యారు.

ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ యాలాల మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, వెంకట్ రెడ్డి, సర్పంచ్ పాండు రంగారెడ్డి, కె. చంద్రశేఖర్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం



మేడ్చల్, అక్షిత ప్రతినిధి: మూడు చింతలపల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ బాబు మోసేస్ అధ్యక్షతన, మున్సిపల్ చైర్మన్ జాము రవి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ, 6వ వార్డుల లో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కుటుంబానికి ఆపద సమయంలో ఈ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మోర్సుబాయి శశిరేఖ, కౌన్సిలర్లు గొంది శ్రీవాణి, దోసకాయల లత, పెద్దిరెడ్డి శ్రీలత, గిరిపల్లి జ్యోతి, చిన్నలచ్చ సరిత, ర్యాకల నీరజ్ గౌడ్, ఆది అజయ్ కుమార్, మెరుపాటి గోవర్ధన్ రెడ్డి, గూడా జంగారెడ్డి, ముద్దం పాపిరెడ్డి, నాయకులు వెంకట నరసింహారెడ్డి, దత్తాత్రేయ గౌడ్, రవీందర్ రెడ్డి, రాంరెడ్డి మున్సిపల్ అధికారులు అర్షద్ అహ్మద్, డీఈ స్ఫూర్తి, రాజేశ్వర్ రెడ్డి, మోహన్ సింగ్, మెడికల్ ఆఫీసర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు

పిల్లల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా వ్యాప్తంగా 492 బాలల రక్షణ కమిటీలను పునరుద్ధరిస్తాం

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ అక్షిత ప్రతినిధి : ప్రపంచ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు నిర్మాతలని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.పిల్లల హక్కులను పరిరక్షిస్తూ, బాలల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి చిన్నారికి సమాన విద్యావకాశాలు కల్పించాలని, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, బాలలపై వేధింపులను పూర్తిగా నిర్మూలించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 492 గ్రామాల్లో బాలల రక్షణ కమిటీలను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రుబీన ఫాతిమా మాట్లాడుతూ..ప్రతి బాలుడు, బాలిక భయంలేని వాతావరణంలో ఆనందంగా బాల్యాన్ని గడుపుతూ ఉన్నత లక్ష్యాలను సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

అనంతరం బాలల హక్కుల రూపొందించిన పాటను ఆవిష్కరించారు.

వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రశంసా పత్రం, షీల్డ్ లు అందించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ హరి ప్రసాద్, మెదక్ సీడీపీఓ వెంకటరమణ, ఏసీడీపీఓ సల్మా సుల్తానా,పిడి ఎంఇపిఎంఎ హన్మంతరావు,విద్యా శాఖ జ్యోతి సి డబ్ల్యూ సి మెంబర్ చైర్‌పర్సన్ ఉప్పలయ్య,సునీత కొర్రపాటి రాకేష్, ప్లాన్ ఇండియా ఎన్జీవో, రాహుల్, విజన్, కైలాష్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం

మేకల శ్రీనివాసరావు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి



కోదాడ అక్షిత ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ సానిటరీ వర్కర్స్ గత ఏడు రోజులుగా సమ్మె నిర్వహించి సాధించుకున్న జీతభత్యాల పెంపుదలను తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు ఈరోజు కోదాడ ప్రభుత్వాసుపత్రిలో పనిచేయుచున్న కార్మికుల తో కలిసి సాధించుకున్న హక్కుల గురించి మాట్లాడారు సానిటరీ ఔట్సోర్సింగ్ పేషంట్ కేర్ సెక్యూరిటీ జీతాలను 2.243 రూపాయలు పెంపుదల చేసుకోవడం జరిగింది . అందులోనుండి పిఎఫ్ 1800 ఈఎస్ఐ కింద 152 రూపాయలు పోగా మిగిలిన 18.291 నెలసరి వారికి ఇవ్వాలని డైరెక్టర్ మెడికల్ ఎన్ఫోర్స్మెంట్ తో చర్చల సందర్భంగా ఒప్పందం జరిగిందని వారు పత్రిక పరంగా తెలియజేశారు ఈ జీతాలు తక్షణం అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మరియు హాస్పటల్ సూపర్డెంట్ దశరథ నాయక్ కి హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అనుబంధం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ నాగరాజు బి బాలు ఎస్ కే రఫీ ఓ ఎంకమ్మ జానయ్య సరోజిని శిరీష జానమ్మ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వివరాల నమోదు తప్పులు లేకుండా చేపట్టాలి



రామన్నపేట, అక్షిత ప్రతినిధి: మండలంలోని రామన్నపేట గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు సంబంధించి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి కె. రాఘవ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నమోదు చేస్తున్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శి, ఆపరేటర్లకు సూచించారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేసి, ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రఫీ, ఉపసర్పంచ్ మోటె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మేఘన పెళ్లికూతురు వేడుకకు హాజరై ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి



రాయపర్తి, అక్షిత ప్రతినిధి: రాయపర్తి మండలం కొలనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమాచార్యులు కుమార్తె మేఘన పెళ్లికూతురు వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై వధువు మేఘనను ఆప్యాయంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వేడుకలో పాల్గొన్నారు.

రైతు సమస్యలపై నవంబర్ 26న దేశ వ్యాప్త నిరసనలు

ఏఐకేఎస్ జాతీయ మహాసభల్లో పాల్గొన్న వారికి ధన్యవాదాలు

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి,కార్యదర్శి కందాళ్ల శంకర్ రెడ్డి



సూర్యాపేట , అక్షిత బ్యూరో : నల్లగొండలో నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణరైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లు నాగార్జున రెడ్డి,కందాళ్ల శంకర్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 15న నల్లగొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతం కావడానికి సూర్యాపేట జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, రైతులు,సభ నిర్వహణకు సహకరించిన పాఠశాల యాజమాన్యానికి రైతు సంఘం జిల్లా కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నవంబర్ 16 నుంచి 18 వరకు జరిగిన జాతీయ మహాసభల్లో దేశ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా కనీస మద్దతు ధరలను నిర్ణయించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలని, మార్కెట్‌లో మధ్య దళారుల దోపిడీని అరికట్టాలని మహాసభ తీర్మానించిందన్నారు.ఈ తీర్మానాల అమలు కోసం రాబోయే కాలంలో రైతులను పెద్ద ఎత్తున సమీకరించి దేశ వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఏఐకేఎస్,సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఇచ్చిన పిలుపులో భాగంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26న మండల,జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నిరసనల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు,కొప్పుల రజిత, జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి,వీరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్ చౌరస్తాలో రూ.4 కోట్లతో సెంటర్ లైటింగ్ ప్రారంభం....!

ఆర్మూర్ పట్టణానికి మరో ఆకర్షణగా నూతన విద్యుత్ దీపాల వ్యవస్థ...!

ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్...!



ఆర్మూర్, అక్షిత బ్యూరో: ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ చౌరస్తా వద్ద రూ.4 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన సెంటర్ లైటింగ్ వ్యవస్థను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రెడ్డితో కలిసి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెర్కిట్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల వ్యవస్థతో రహదారికి మరింత అందం చేకూరడంతో పాటు రాత్రివేళల్లో వెలుతురు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కలగనుంది. పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ పనులు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోన్ లహరి, మండల, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.